ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 18 ఏప్రిల్ , 2026 | పేజీలు : 06

## సబ్‌జైలును తనిఖీ చేసిన డాక్టర్ సౌమ్యమిశ్రా



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర కారాగార శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా శుక్రవారం సూర్యాపేట సబ్‌జైలును సందర్శించి తనిఖీ చేశారు. జైలు పరిసరాల పరిశుభ్రత, ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖైదీల సమస్యలు, అవసరాల గురించి వివరాలు తెలుసుకున్నారు. జైలులో ఉన్న ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిన డిజి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన మందులు సరిపడా నిల్వ ఉంచాలని సూచించారు. అదేవిధంగా జైలులో భద్రతా లోపాలు ఎక్కడైనా ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించి, సిసి టివి వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలని అదికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఖైదీల పునరావాసానికి సంబంధించిన కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. కారాగార శాఖ అధికారులు, హైదరాబాద్ రేంజ్ డిఐజ్ ప్రిజన్స్ డాక్టర్ డి. శ్రీనివాస్, నల్లగొండ డి.ఎస్.జె.ఎ.ఆర్. శోభన్‌బాబు, సూర్యాపేట సబ్ జైల్ సూపరింటెండెంట్ బి. సుధాకర్ పాల్గొన్నారు.

# నీళ్లు లేట్... గుంతలు అప్‌డేట్!

**అమృత్ 2.0లో పనుల కంటే గుంతలే వేగంగా పూర్తి ... నందికొండలో ప్రజల ఇబ్బందులు**

**ప్రజాపక్షం/నందికొండ:** పథకం నీళ్ల కోసం..ఫలితం గుంతల కోసం...అన్నట్లుగా నందికొండ మున్సిపాలిటీలో అమృత్ 2.0 పనులు ప్రజలకు ఉపయోగం కంటే ఇబ్బందులనే ఎక్కువగా మిగుల్చుతున్నాయి.సరైన ప్రణాళిక లేకుండా చేపట్టిన పనుల వల్ల స్థానికులు గత నాలుగు నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు.నందికొండలో అమృత్ 2.0 పనుల తీరు చూస్తే ముందు కప్పు పెట్టి తర్వాత ఇల్లు కట్టే ప్రయత్నం అన్నట్లు కనిపిస్తోంది. సాధారణంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయిన తర్వాత పైప్‌లైన్ పనులు చేపట్టాలి.అయితే ఇక్కడ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ట్యాంక్ నిర్మాణం ఇంకా సగం కూడా పూర్తికాకముందే ఇళ్ల ముందుభాగాల్లో గుంతలు తవ్వి పైప్‌లైన్లు వేసేశారు.ఇప్పుడు ఆపైప్‌



ముందే వేసిన పైపులైన్లతో ధ్వంసమైన రోడ్డు

లైన్లు ఎప్పుడు ఉపయోగంలోకి వస్తాయో తెలియని పరిస్థితి నెలకొనగా,గుంతలు మాత్రం ప్రజల రోజువారీ జీవితాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ముందు ఫలితం తర్వాత పని అనే విధానాన్ని అమలు చేస్తున్నట్టుగా అధికారుల,కాంట్రాక్టర్ల పని తీరు కనిపిస్తోంది.

**నాలుగు నెలలుగా ఇబ్బందులు**

ఇళ్ల ముందు పైప్‌లైన్ కోసం తవ్విన గుంతలను ఇప్పటివరకు పూడ్చకపోవడంతో రోడ్లు దెబ్బతిన్నాయి. రాళ్లతో కూడిన మట్టిగుంతలు అలాగే ఉండిపోవడంతో ప్రజలు ఇంటి బయటకు రావడానికే కష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు,చిన్నపిల్లలు



ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది.పైప్‌లైన్ పనులు పూర్తయినా,తదుపరి పనులను పట్టించుకోకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమైంది.అసలు ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే ముందుగా వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి కావాలి. అయితే ఆ ట్యాంక్ ఎప్పుడు పూర్తవుతుందో,పైప్‌లైన్లు ఎప్పుడు ఉపయోగంలోకి వస్తాయో స్పష్టత లేకపోవడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది.

**స్వంత ఖర్చుతో మరమ్మతులు చేసుకోవాల్సిన అవసరం లేదు**



అమృత్ 2.0 పథకంలో భాగంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులు మరో ఆరు నెలల్లో పూర్తవుతాయి.ట్యాంక్ పూర్తయిన వెంటనే మొత్తం కాలనీకి పైప్‌లైన్ కనెక్షన్లు అందుబాటులోకి తీసుకువస్తాం.పైప్‌లైన్ పనుల వల్ల ఇళ్ల ముందు జరిగిన నష్టాన్ని ప్రభుత్వశాఖ తరపున పూర్తిగా పునరుద్ధరిస్తాం.ఎవరూ స్వంత ఖర్చుతో మరమ్మతులు చేసుకోవాల్సిన అవసరం లేదు అని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి తెలిపారు.

**ట్యాంక్ నిర్మాణానికి అనుగుణంగా పనులు జరగలే**



వాటర్ ట్యాంక్ పూర్తి కాకముందే పైప్‌లైన్ పనులు ప్రారంభించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముందస్తు ప్రణాళిక లేకుండా చేపట్టిన ఈ పనులు రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ట్యాంక్ నిర్మాణానికి అనుగుణంగా పనులు జరిగి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు అని సామాజిక కార్యకర్త రాందాస్ విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంక్ పనులను వేగవంతం చేసి,గుంతలను పూడ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు.



## ఉదయం మంచు పొగలు.. మధ్యాహ్నం భగభగలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** వాతావరణంలో కలిగే మార్పుల వల్ల అక్కడక్కడ వింత పరిస్థితులు నెలకొంటున్నాయి. వేసవికాలం పైగా ఏప్రిల్ నెల కావడంతో ఎండలు దంచి కొడుతున్నాయి. వేడి తాపానికి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. జనాలు రాత్రి అయితే ఉక్క పోత ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. మధ్యాహ్నం వేడికి భయపడి తట్టుకోలేక రోడ్లన్నీ రోడ్లపై తిరగడానికి భయపడి ఇంటికి పరిమితం కావడం వల్ల నిర్మానుష్యంగా మారుతున్నాయి. అయినప్పటికీ ఉదయం విచిత్రంగా పోచంపల్లిలో మంచు పొగలతో దట్టంగా అలుముకున్న దృశ్యం కెమెరా కంటికి చెక్కింది. చల్లని ఏసీ గాలుల వలె పట్టణమంతా వ్యాపించి మంచు దుప్పటి వలె అలుముకుంది. దారిన వెళ్లే వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించారు. పగలు ఎండతో భగభగలు.. ఉదయం ఏంటి ? ఇలా చల్లని మంచు పొగలు అని పట్టణవాసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చలికాలంలో చల్లటి వాతావరణంలో దర్శనమిచ్చింది. ఏసీలు ఫ్యాన్లు ఉన్నప్పటికీ జనాలు రాత్రిపూట కుంపటిలో నిద్రించినట్లు భావించిన వారికి ఉదయం తెల్లవారుజామున బయటికి వెళ్లగానే తుషార శీతల గాలులు మేనును తాకేసరికి కొత్త అనుభూతికి లోనయ్యారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా



**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భువనగిరి నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితి, వినియోగదారులకు ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ పనులు, కొత్త కనెక్షన్లు, లైన్ల అప్గ్రేడేషన్ వంటి అంశాలపై ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాడ్జీలు ధరించి ఉద్యోగుల ధర్నా

**ప్రజాపక్షం/యాదాద్రి :** తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక & పెంక్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (టిజిఇజెఎసి) రాష్ట్రకార్యవర్గం పిలుపు మేరకు 17న జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు ఉద్యోగులు భోజన విరామ సమయములో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహ అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా జెఎసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి హాజరైనారు. ఇట్టి ధర్మాను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 2023 నుండి రావలసిన రెండవ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బెనిఫిట్స్ మొత్తమును ఏకకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పెన్షన్ బెనిఫిట్స్ అందక ‘80 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల యొక్క పెండింగ్లో ఉన్న ఉద్యోగుల 13 వేల కోట్ల బిల్లులు మరియు పెండింగ్‌లో ఉన్న 5 డిఏలను కూడా వెంటనే విడుదల చేయాలన్నారు. జెఏసి సెక్రటరీ జనరల్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు భగత్ మాట్లాడుతూ ఉద్యోగులకు హామీ ఇచ్చిన హెల్త్ కార్డుకు వెంటనే మంజూరి చేయాలని అలాగే కొత్తపెన్షన్ విధానం(సిపిఎస్) రద్దుచేస్తూ పాత పెన్షన్ విధానం (ఒపిఎస్)ను యధావిధిగా అమలుచేయాలని డిమాండ్ చేశారు. జెఏసి డిప్యూటీ సెక్రటరీ జనరల్ అమరెందర్ రెడ్డి (పిఆర్‌టియు), కో చైర్మన్ యాదయ్య(యుటిఎఫ్), యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు, జెఏసి కో చైర్మన్ జగన్మోహన్ ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా టిఎన్‌జిఒస్ కోశాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.






## ఘనంగా పోషణ్ పక్వాడ

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** పోషకహార లోపాన్ని నిర్మూలించడానికి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులలో ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడానికి మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు దేశ వ్యాప్తంగా జరిగే పోషణ్ పక్వాడ అవగాహన సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అంగన్‌వాడీ టీచర్ ప్రియాంక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల సాధనకు తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/నడిగూడెం:** ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల ప ట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వారి డిమాండ్‌ను మెమోరాండం రూపంలో స్థానిక తహసిల్దార్ సూరయ్యకు సమర్పించారు. జూన్ రెండో తేదీ నుండి పిఆర్‌సి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించాలన్నారు. మే 1 నుండి ఉద్యోగస్తులందరికి హెల్త్‌కార్డు అమలు చేయాలని, సిపిఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘం నాయకులు పోలూరి శ్రీనివాసరెడ్డి, కాసాని నాగేశ్వరరావు, బాణోతు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కోటయ్య, రెవిన్యూ, పంచాయతీ రాజ్, అరోగ్యశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపిల ఫ్లెక్సీల దహనం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** బిజెపికి చెందిన కర్ణాటక ఎంపి తేజస్వి సూర్య తెలంగాణ ఆంధ్ర విభజనను భారత్‌పాక్ విభజనతో పోల్చడాన్ని నిరసిస్తూ సిపిఐ, బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 8 మంది ఎంపిల ఫ్లెక్సీలను దహనం చేశారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు దూళిపాళ ధనుంజయనాయుడు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్‌లు మాట్లాడుతూ కర్ణాటక ఎంపి తేజస్వీ సూర్య పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ఆంధ్ర విభజన, భారత్‌పాక్ విభజన లాంటిందని వ్యాఖ్యానిస్తే రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రికిషన్‌రెడ్డి అలా మాట్లాడలేదని తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సతీష్, నాగరాజు, శ్రీనివాసరెడ్డి, శ్రీను, నాగార్జున, వెంకట్, శ్రీనివాస్, గురవయ్య, మనోజ్ పాల్గొన్నారు.



# ఎఎల్‌ఎంఎస్‌సి కమిటీ సమావేశం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని కుంకుడుపాముల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్, ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులతో కలిసి అంగన్వాడీ కేంద్రం పనితీరును సమీక్షించారు. గర్భిణీ స్త్రీలకు , బాలింతలకు అందుతున్న పోషకాహార నాణ్యతను పరిశీలించారు. కేంద్రానికి వచ్చే చిన్నారుల బరువు,ఎదుగుదల మరియు వారికి అందిస్తున్న పౌష్టికాహార పంపిణీ తీరును పర్యవేక్షించారు. అంగన్వాడీ కేంద్రాల్లో



మెరుగైన సౌకర్యాలు కల్పించడం మరియు పోషకాహార లోపం లేకుండా చూడటంపై సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఉపసర్పంచ్ నల్ల మధుసూదన్ రెడ్డి,అంగన్వాడీ టీచర్ విజయ లలిత,ఆశా వర్కర్ వసంత, స్కూల్ టీచర్ ఉమా రాణి పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కృషితోనే కులగణన



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తీన్మార్ మల్లన్న కృషితోనే కులగణన వివరాలు వెల్లడయ్యాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న ఫోటోకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన అంశాన్ని దేశవ్యాప్తంగా ప్రాధాన్యంగా తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నదే నన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కులగణన తప్పనిసరి అన్నారు. కులగణన ద్వారా వెనుకబడిన వర్గాల అసలు పరిస్థితి వెలుగులోకి వచ్చి, వారికి తగిన విధంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. తీన్మార్ మల్లన్న ఈ అంశాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా సామాజిక న్యాయం సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆయన చేసిన పోరాటం వల్లే కులగణనపై నేడు దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ నీరజ గౌడ్, మామిడి అంజయ్య, మీర్ అక్బర్, కొన్నె మంజుల గౌడ్, చాంద్‌పాషా, కుంభం నాగరాజు, వర్రె కవిత, నారాయణదాస్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నిరసన

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిజిఇ జెఎసి తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున నల్లబ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిజిఇ జెఎసి రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు, ప్రోగ్రాం కన్వీనర్ మట్టపల్లి రాధాకృష్ణ, జిల్లా చైర్మన్ ఎస్‌కె జానిమియా, సెక్రటరీ జనరల్ భూపాల్, అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగెళ్ల జితేందర్ రెడ్డిలు మాట్లాడుతూ పిఆర్‌సి ఏర్పాటై 30 నెలలు పూర్తయినందున ప్రభుత్వ ఉద్యోగులకు 51 శాతం ఫిట్మెంట్‌తో తెలంగాణలో 2వ పిఆర్‌సి అమలు చేయాలన్నారు. పిఆర్‌సి గడువు పొడిగించవద్దని




వెంటనే పిఆర్‌సి నివేదిక తెప్పించి జూన్ 2 లోపు పిఆర్‌సి అమలు చేయాలన్నారు. ప్రభుత్వం రూ.700ల కోట్ల పెండింగ్ బిల్లులు విడుదల చేసినప్పటికి రాష్ట్రంలో నెలకు సగటున 600ల మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండగా బకాయిలు భారీగా పేరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమయ్య, ఆకాష్‌వర్మ, అంజయ్య, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, రాంబాబు, జహంగీర్, శ్రీనివాస్, దున్న శ్యామ్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలం కంకణాలగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ సిరిపంగి రమేష్ (38) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం 6 గంటలకు కన్నుమూశారు. ఆయనకు భార్య కుమార్తె, కుమారుడు కలరు స్థానికంగా విధులు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు పరిష్కారంలో చురుకుగా పాల్గొనేవారని గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ పార్థివ దేహం పై సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, సిపిఐ నాయకులు ఎర్రోళ్ల లింగయ్య, ఈద మల్లయ్య, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## అమావాస్య అన్నదానం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి అన్నప్రసాదం స్వీకరించారు. ఆర్యవైశ్యుల దాతల సహకారంతో 18నెలల నుండి దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిబండ శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మ ణ్, ఊటుకూరు నటరాజ్, కృష్ణమూర్తి, ఉప్పుల పుల్లయ్య, నీలా రామ్మూర్తి, చందా కిషన్, చారుగండ్ల వెంకటేశ్వర్లు, వీరవెల్లి శ్రీను, భువనగిరి అంజయ్య పాల్గొన్నారు.



## బిసి ముద్దుబిడ్డ విదేశాల్లో ఐటి గ్రాడ్యుయేషన్ పూర్తి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన గరిడేపల్లి మండల ప్రెస్‌క్లబ్ చైర్మన్, బిసి నాయకుడు కొండాసైదులు గౌడ్ కుమారుడు దీపక్‌కుమార్‌గౌడ్ అస్ట్రేలియా ప్రముఖ సంస్థ ఫ్లండర్ యూనివర్శిటిలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐటి కోర్సులో గ్రాడ్యుయేషన్ విజయవంతం చేసిన సందర్భంగా శుక్రవారం మండల ప్రజలు హార్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి విదేశాల్లో ఉన్నత విద్యను పూర్తి చేయడం గర్వకారణమని, దీపక్ సాధించిన విజయం యువత ఆదర్శంగా నిలుస్తుందని గిరిజన నాయకులు తెలిపారు. కృషి, పట్టుదలతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సందీప్‌నాయక్, నరేందర్‌నాయక్, బాలునాయక్, శ్రీను నాయక్, కోటయ్య, నాగరాజు లు అభినందించారు.

## తాలు లేకుండా తీసుకుని రావాలి



**ప్రజాపక్షం/మునగాల:** రైతులు ధాన్యంలో తాలు లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. రైతులు తప్పని సరిగా ధాన్యంలో తాలు, మట్టిపెల్లలు లేకుండా, తేమ శాతం17 లోపు ఉండేలా చూడాలని, రైతులు సీరియల్ ప్రకారం రిజిస్టర్‌లో పేరు నమోదు చేసుకుంటూ, ప్రతిరోజు తప్పని సరిగా తేమశాతాన్ని పరీక్షిస్తూ, నాణ్యతగా తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, ఆకుపాముల వ్యవసాయ విస్తరణ అధికారి మహితరెడ్డి, సెంటర్ నిర్వాహకులు కాసాని గోపి, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సదస్సును జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ మాట్లాడుతూ రేపు హైదరాబాదు తార్నాకలోనీ మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లోజరగబోయే తెలంగాణ ఉద్యమకారుల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగు సదస్సుకు భారీ ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు తరలి రావాలని కోరారు. ఉచిత హెల్త్, బస్సు కార్డులు ఇవ్వాలని జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు ఇచ్చే తరహా ఇక్కడ తెలంగాణ ఉద్యమకారులకు సౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు రెబ్బాస్ రాములు, గడ్డం యాదగిరి, పెండం రవి, శ్రీ రామోజీ నరసింహచారి పాల్గొన్నారు.

## మహా మృత్యుంజయ హోమం

**ప్రజాపక్షం/అనంతగిరి:** తెలంగాణ శబరిమలై అనంతగిరి అయ్యప్ప స్వామి సన్నిదిలో శుక్రవారం నాడు అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో సమస్త ప్రజల అపమృత్యుంజయ, దోషాలు తొలగి ఆరోగ్యంగా జీవించాలని హోమం నిర్వహించినట్లు ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో బాగుండాలని కోరారు. ప్రతిరోజు తెలంగాణ శబరిమలై అనంతగిరి కొండపై వెలసిన అయ్యప్ప స్వామి సన్నిదానంలో పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాగిరిప్రసాద్, పి.నర్సింహరావు పాల్గొన్నారు.



## గీత కార్మికుడికి గాయాలు

**ప్రజాపక్షం/మోటకొండూర్** : యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూరు మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గడ్డం యాదగిరి గౌడ్ శుక్రవారం ఉదయం గీత వృత్తిలో బాగంగా తాటిచెట్టు ఎక్కి గొలకు మేర వేయుచుండగా ప్రమాదవశాత్తు మొకు జారి చెట్టుపై నుండి కింద పడి తీవ్ర గాయాలు కాగా తోటి గీతా కార్మికులు చూసి భువనగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తీసుకవెళ్ళి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ నాగోలులోని సుప్రజ హాస్పిటల్‌కు తరలించారు. గాయపడిన గీత కార్మికుడు కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియ మంజూరు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఎక్సైజ్ అధికారులను కోరారు.

## కులగణనలో గౌడ కులస్తులకు తీవ్ర అన్యాయం

**ప్రజాపక్షం/రామన్నపేట** : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన కులాల వారి జనాభా లెక్కలలో తమ గౌడ కులస్తులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షుడు కప్పల(పరిటాల)రవికుమార్ గౌడ్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోడి కూసిన కాడ కోటి మంది గౌడులు పుడతారు అనేది పరమేశ్వరుడు గౌడ్ లకు పెట్టిన ఆశీర్వాదం అని, దాని ఫలితంగానే ఏగ్రామం,ఏమండలం, ఏజిల్లా, ఏరాష్ట్రంలో చూసిన గౌడ జనాభా అధికంగా కనబడుతుందని, క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులకు,ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక గణాంకాలకు పొంతనలేదని.ఈ లెక్కింపు ప్రక్రియలో పారదర్శకతలు లోపించిందని.కావాలని కొన్ని వర్గాలను ముఖ్యంగా గౌడ కులాల సంఖ్యను తగ్గించి చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం

**ప్రజాపక్షం/మోటకొండూర్** : ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని మోటకొండూరు ఎస్సై డి.అశోక్ కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూరు పోలీస్ స్టేషన్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్స్ యాదవ్ ఆదేశానుసారం అర్రీవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మోట కొండూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైమింగ్, ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ పై అవగా హన కార్యక్రమంలో పాల్గోని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ విజయ్, సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వంగాల నికిత మహేందర్, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.




## డిలిమిటేషన్‌తో బిసిలకు ఎలాంటి ప్రయోజనం లేదు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్రం తీసుకొచ్చిన డిలిమిటేషన్ వల్ల బీసీలకు ఎలాంటి ప్రయోజనం లేదని పెంచిన అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు మహిళల పేరుతో మళ్లీ అగ్రకులాలకే దక్కుతాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. దేశ వ్యాప్తంగా బీసీ కులగణన పూర్తి చేసి జనాబా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. బీసీ ప్రధాని అయి ఉండి బీసీలకే మోడి మోసం చేస్తున్నారని అన్నారు. బీసీ కులగణన, బీసీ బిల్లు పెట్టకుండా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఎలా పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే చట్టసభలు అగ్రకులాలకు చుట్టాలుగా తయారయ్యాయని, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్ బిల్లుతో మళ్లీ అగ్రకులాలే చట్టసభలకు వెళ్తారని, బీసీ బిల్లు పెట్టి బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తేనే ప్రయోజనం ఉంటుందన్నారు. కార్యక్రమంలో విక్రమ్‌గౌడ్, కనకాల శ్యామ్, కుర్మా గణేష్ చారి, క్రాంతికుమార్, మణి, కవిత, స్వర్ణ, గౌతమి, అంజమ్మ, జగన్నాధం, సంధ్యారాణి, హరి, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి...



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** రాష్ట్రంలో మిగిలిపోయిన విఆర్‌ఏ, విఆర్‌ఏ వారసులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం విఆర్‌ఏ వారసులు కొండమల్లేపల్లి తహశీల్దార్ నరేందర్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా విఆర్‌ఏల వారసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన విఆర్‌ఏల వారసులకు 81, 85 జీవో ప్రకారం 3,797 మందికి ఉద్యోగాలు కల్పించి నియామక పత్రాలు ఇవ్వాలని కానీ 30 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు ఉత్తర్వులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు లేక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కొండమల్లేపల్లి విఆర్‌ఏ వారసుల మండల అధ్యక్షుడు బోడ్డు రామకృష్ణ, కాటి నగేష్, కాటి జానీ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ పై విషం చిమ్ముతున్న బిజెపి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : బీజేపీ తెలంగాణ పై విషం చిమ్ముతుందని అనేక మంది బలిదానాలు,పోరాటాలు,త్యాగాలను అవహేళన చేస్తున్న బిజెపిని తెలంగాణలో భూస్థాపితం చేస్తామని నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత హెచ్చరించారు.పార్లమెంట్లో కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చాడాని నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో నిరసన చేపట్టి అనంతరం ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా కైలాష్ నేత మాట్లాడుతూ ఆనాడు యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందని 60 సంవత్సరాల కలను సాకారం చేసి ప్రజాసామ్య పై గౌరవం పెంచిన దేవత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ నష్టం పోయిన ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఏర్పాటును చేసిన మానవత వాది అని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎండి ముంతాజ్ అలీ,పేరిక వెంకటేశ్వర్లు,జిల్లాపల్లి పరమేశ్,నోముల జనార్ధన్,కోమటిరెడ్డి అంజి రెడ్డి,చింతమల్ల వెంకటయ్య,వేముల గోపీనాథ్,పగుళ్ళ రాజు, చర్లపల్లి గౌతమ్,మేకల సాగర్ రెడ్డి,అంబల హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఆర్‌పై అవగాహన

**ప్రజాపక్షం/చండూరు:** పట్టణంలో రోడ్ సేఫ్టీ కార్యక్రమాల భాగంగా రోడ్డు ప్రమాదాల సమయంలో క్షతగాత్రులకు తక్షణ ప్రథమ చికిత్స అందించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజల్లో స్పందించే సామర్థం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించారు.ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే స్థానిక ప్రజలు గాయపడిన వారికి ఎలా సహాయం చేయాలి,ముఖ్యంగా సీపీఆర్ (హృదశ్వాస పునరుద్ధర) ఎలా చేయాలో ప్రాక్టికల్‌గా వివరించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజు మార్గదర్శకత్వంలో,108 అంబులెన్స్ వచ్చేంతవరకు పాటించాల్సిన ప్రథమ చికిత్స విధానాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో చండూరు ఎస్ఐ శివ కుమార్, డాక్టర్ రాజు, 108 సిబ్బంది పాల్గొన్నారు.



## మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : జనసేన పార్టీఅధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సేవ దృక్పథంతో, ఆయన స్ఫూర్తితో ప్రజలకు వేసవికాలంలో దాహార్తిని తీర్చడానికి యాదాద్రిభువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల కేంద్రంలో జనసేన నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 1300 మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు ఊట్కూరు సంతోష్ కుమార్ గౌడ్, సుంకరి శశిధర్, కందుకూరి వేణు, పవన్, శ్రీశైలం, నరసింహులు పాల్గొన్నారు.





## జనజాతరను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చిట్యాల:** కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా ఏప్రిల్ 19న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిపూ జ్యోతిరావ్ పూలే, అంబేద్కర్ జనజాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు బొడ్డు బాబురావులు విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గురువారం జనజాతరకు సంభందించిన కరపత్రాలను వారు విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె ఎల్లేష్, పల్లె నర్సింహ్మా, పల్లపు పెంటయ్య, గాదె కృష్ణ, రుద్రవరం యాదయ్య, పార్వతమ్మ, వెంకన్న, మల్లేశం, నర్సింహ్మా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/చిట్యాలః** తెలంగాణపై లోక్‌సభలో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు తేజస్వీ సూర్య చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా తేజస్వీ సూర్య మాట్లాడటం అతనికి తగనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పందరి రమేష్, గుండెబోయిన సైదులు, బొబ్బలి రాంరెడ్డి, కౌన్సిలర్లు కుక్కల మోహన్, ఏర్పుల పరమేశ్, బొబ్బలి సందీప, గాలి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి దక్కాలని మోకాళ్లపై చెరువుగట్టు మెట్లెక్కిన అభిమాని



**ప్రజాపక్షం/నాంపల్లి** : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై తనకున్న వీరాభిమానాన్ని చాటుకున్నారు. నాంపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన లింగస్వామి.తన అభిమాన నాయకుడికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కాలని కాంక్షిస్తూ ఆయన అత్యంత కఠినమైన మొక్కును చెల్లించుకున్నారు.ముష్టిపల్లి గ్రామం నుండి నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు లింగస్వామి పాదయాత్ర చేపట్టారు. అనంతరం గుట్టపై ఉన్న స్వామివారి సన్నిధికి మోకాళ్లపై మెట్లు ఎక్కుతూ వెళ్లారు.రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కితే మునుగోడు నియోజకవర్గంతో పాటు జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** చిరు ధాన్యాలు తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని ఐసిడిఎస్ సీడిపివో ఎండి. ఖతీజ గర్భిణి, బాలింతలకు సూచించారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాలనీ 5వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత తదితరల అంశాలపై గర్భిణి, బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ కే. రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు వెంకటమ్మ, సంతోష, శోభ, మాణిక్యమ్మ, జ్యోతి, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.


# పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలంగాణ ప్రభుత్వ గెజిటెడ్, ఉద్యోగుల, పెన్షనర్స్, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పోచంపల్లి రెవెన్యూ, ఉపాధ్యాయ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో జూన్ 2 నాటికి పిఆర్సి అమలు చేయాలని, పెన్షనర్ల సమస్యలు ఉద్యోగులందరికీ హెల్త్ కారడ్స్, గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీల అమలు, టీచర్స్ సమస్యలు బదిలీలు, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,4 ప్రధాన డిమాండ్లతో 64 అంశాలతో కూడిన మెమొరండంను ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిజిజెఏసి నాయకులు నాగేశ్వరరావు, గుత్తా వెంకట్ రెడ్డి మహిపాల్ రెడ్డి రాజిరెడ్డి, మునుగోటి అంజయ్య, అనిరుద్ కుమార్, వెంకన్న, వై.రవీందర్, నాగేందర్ రెడ్డి, శ్రీధర్, బి.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా టిజిఇజెఎసి మండల ఇంచార్జ్ బి.మమత నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ సంస్థాన్ నారాయణపురంకు వినతిపత్రం అందించారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోఆర్ ఐ లు సయ్యద్ జుబెరుద్దీన్, కట్ట పాండు, వెంకటేష్ యం పి ఎస్ ఓ నిర్మల , ఆర్ ఓ సుజాత, రేణుక ,గ్రామ పాలన అధికారులు శ్రీను, నరసింహ, రాము, బాలరాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుచర్ల**: ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిజి ఈ జెఏసి నాయకుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం నాలుగు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ సురిగి సైదులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, తహశీల్దార్ రాజశేఖర్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. పిఆర్‌టియు, డిటిఎఫ్, టిపిటిఎఫ్, యూటిఎఫ్, టిజియుఎస్, టియుపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో నాయకులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సంద్యాల వినోద్ కుమార్, అల్లాడి సత్యనారాయణ, బొల్లెద్దు నరేందర్, వెంకటేశ్వర్లు, ఆనంద్ భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, రాంజీ, ధనుష్‌రావు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ కార్యచరణ సమితి కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. శుక్రవారం కోదాడ రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం ఎదుట టిఎన్‌జివో అధ్యక్షుడు గడ్డం చిరంజీవి ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపా



ధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో సూర్యానారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు గడ్డం చిరంజీవి, తీగల నరేష్, రావెళ్ల సీతరామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, బంధం వెంకటేశ్వర్లు, అర్‌సిరెడ్డి, రామనర్సయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్** : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగాలు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు మండల పరిషత్ సిబ్బంది, పిఆర్‌టియు, యుటిఎఫ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పీఆర్సీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని జప్తివీరప్ప గూడెం జడ్పీహైస్కూల్‌లో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకళ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటి నాయకులు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు ఏశమల్ల నాగయ్య, కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి, బాదం భిక్షపతి, బి విజయ, మనోహర్, ఏళ్ళ అనంత రెడ్డి, బాణాల శ్రీనయ్యచారి, నర్రా సరళ, దంతూరి సైదులు, రంగా రామలింగయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం టిఎస్‌యూటిఎఫ్, పిఆర్‌టియూ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి తహశీల్దార్ నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో టిఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస చారి, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు భానుప్రకాష్,



కొండమల్లేపల్లి అధ్యక్షులు నరేందర్, జి. చిన ముత్యాలు, పిఆర్‌టియూ అధ్యక్షులు ఏరుకొండ అంజయ్య, శివప్రసాద్‌రెడ్డి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల**; రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం టిజేఏసి పిలుపు మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై మధ్యాహ్న సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో చండీరాణి, ఎంపివో సలీం, దేవేందర్, మున్నీవర్, మధు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నకిరేకల్:** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ యశ్వంత్ రాజ్ కు వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలోటీజీఈ జెఏసి నకిరేకల్ శాఖ అధ్యక్షుడు నరేష్,. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాపిరెడ్డి,టీఎన్జీవోస్ నాయకులు యాదగిరి,వీరేందర్,వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు టి. నరసింహమూర్తి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/త్రిపురారం:** జేఏసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పిఆర్‌సిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఉద్యోగ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం ఉద్యోగ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.అనంతరం తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ప్రధానోపాధ్యాయులు రవి,ఎన్ సత్యనారాయణ,పిఆర్‌టి ప్రధాన కార్యదర్శి రామనర్సయ్య,అధ్యక్షుడు మధుసూదన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి** : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగ జెఏసి మండల నాయకుడు మాలోతు బిచ్చు నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్ అశ్వినికి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య, రెవెన్యూ, పంచాయితీరాజ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ**; పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో దేవరకొండ యూనిట్ టిఎన్జీవో అధ్యక్షురాలు డి. రుణాదేవి ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, వివిధ కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టిఎన్జీవో సెక్రటరీ జంగయ్య, ట్రెజరర్ నాగరాజు, నాలుగో తరగతి సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి**; టిజిఈజేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కరించాలని కోరుతూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ బృందం డిండి తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కోదాడ రూరల్** : తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటి పిలుపులో భాగంగా శుక్రవారం మండలంలోని ఎర్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుగులోతు మోతిలాల్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో రామానాయక్, జోజిరెడ్డి, బాలాజీనాయక్, పద్మ, ఆండాలమ్మ, అనితా, వీరాచారి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం** : తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగులు, అదికారులు, ఉపాధ్యాయులు, కార్మికుల వేదిక (టిజిఇజెఏసి) ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఉద్యోగులు తహశీల్దార్ రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆర్ఐ ఆత్రేయ, రిటైర్డ్ ఆర్ఐ వాసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ సంఘాల నాయకులు తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి రవీందర్రావు,మండల అధ్యక్షుడు శ్రీరమణ, ప్రవీణ్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తుర్కపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తహసిల్దార్ రవి కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉద్యోగులు, ఆర్ఐ జహంగీర్, గ్రామ పంచాయతీ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** టీజీ జేఏసీ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు శుక్రవారం ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సైదులు, గర్దాస్ సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, మధుసుదనాచారి, సత్యనారాయణ రావు, రమణారెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సిపిఆర్‌పై అవగాహన

**ప్రజాపక్షం/తిప్పర్తి:** మండలం కేంద్రంలోని వ్యవసాయ సభ మార్కెట్ యార్డులో రైతులకు సిపిఆర్ వడదెబ్బ రోడ్డు ప్రమాదాలపై 108 సిబ్బంది అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఎస్ఐ శంకర్ హాజరై మాట్లాడుతూ వేసవి ఎక్కువ ఉండడంతో రైతులకు తగు జాగ్రత్తలు పాటించాలని. ఆపద సమయంలో సిపిఆర్ ప్రాణ దాతగా మారుతుందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక శిక్షపై అవగాహన ఉండాలని సిబ్బందిని సూచించారు. రైతులు,మహిళా రైతులు ఉన్నారు.

## బడిబాట కార్యక్రమం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం కొర్రతండాలో శుక్రవారం ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొర్ర రాంసింగ్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిచాలనే ఆలోచన మానుకోవాలని, మన ఊరి పాఠశాలను రక్షించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్య లక్ష్మి , జగదీష్, వార్డు సభ్యులు లక్ష్మి ప్రశాంత్, సునీత, బద్ధు, అంగన్‌వాడీ టీచర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత...





**ప్రజాపక్షం/డిండి;** శుక్రవారం మధ్యాహ్నం ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాల్‌ల రేషన్ బియ్యాన్ని మండలంలోని నగారాదుబ్బ తండాకు తీసుకువెళుతున్న క్రమంలో పోలీసులు పట్టుకొని బియ్యాన్ని తరలిస్తున్న సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్

శుక్రవారం ఉదయం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మండలంలోని బొల్లనపల్లి సమీపంలో పట్టుకొని వాటిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. రాత్రి వేళలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పోషణ పక్వాడ

**ప్రజాపక్షం/చింతలపాలెం :** తొలి ఆరేళ్ల వయస్సులో పిల్లల మెదడు అభివృద్ధి చాలా అవసరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరిత అన్నారు. మండలంలోని ఎర్రగుంట తండ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ ఫస్ట్ నందు పోషణ పక్వాడ ఆచరణ ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ నగ్మా, ఆశ వర్కర్, తల్లులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్‌లో 2026/27 విద్యాసంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు దోస్త్ ఆన్‌లైన్ ద్వారా మే 7వరకు నమోదు చేసుకోవాలని కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫసర్ బెల్లి యాదయ్య సూచించారు.ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల అధ్యాపకులతో కలిసి పట్టణంలో అడ్మిషన్ల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ,బికాం,బిఎస్‌సి కోర్సులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, ఉన్నత విద్య కోసం పెద్ద పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కళాశాల పనిచేస్తోందని పేర్కొన్నారు.అలాగే విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగు,అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,డాక్టర్ శ్రీనివాసాచారి, శ్రీనివాస్, హరిత,మధుసూదన్ రెడ్డి,శంకర్,శివశంకర్,నర్సింహాచారి,కార్యాలయ సిబ్బంది వెంకన్న,సుదర్శన్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్‌బిఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గ్రామీణ, పట్టణ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్ఎఫ్‌బిఎస్ (నేషనల్ ఫ్యామిలి బెనిఫిట్ స్కీమ్) పథకాన్ని అర్హులైన వారు తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలని గరిడేపల్లి ఎంపిడివో సరోజ సూచించారు. కుటుం బంలో ప్రధాన ఉపాధి పొందే వ్యక్తి అకస్మాత్తుగా మరణించినప్పుడు ఆ కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని, అటువంటి పరిస్థితుల్లో ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ.20వేల రూపాయలు ఒకసారి ఆర్థిక సాయం అందజేస్తారని అన్నారు. సాధారణంగా 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయసు కలిగిన కుటుంబ ప్రధానుడి మరణం సంభవించినప్పుడు ఈ పథకం వర్తిస్తుందని, బిపిఎస్ కుటుంబాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారు డెత్, ఫ్యామిలి మెంబర్, ఇన్‌కమ్, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్, పాస్‌ఫోటో, రెసిడెన్షియల్ సర్టిఫికెట్‌తో ఎంపిడివో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## అమరుల ఆకాంక్షలు నెరవేర్చడానికి 25న కవిత కొత్తపార్టీ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ ప్రజలు ఊహించిన ప్రత్యేక రాష్ట్రం రాలేదని సంపూర్ణ సర్వోదయ తెలంగాణ ఏర్పాటు కోసం అమరుల ఆశయాలు నెరవేర్చడం కోసమే కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ వ్యవస్థాపించడం జరుగుతుందని తెలంగాణ జాగృతి స్టిరింగ్ కమిటి సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలోని టౌన్ హల్‌లో జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసమర్థ ప్రభుత్వాలపై ప్రజలు తిరుగుబాటు సమయంలో కొత్త పార్టీలు ఆవిర్భవించడం సహజమేనని, అమరుల ఆకాంక్షల నెరవేర్చుటకు కవితక్క నేతృత్వంలో నూతన పార్టీ ఆవిర్భవించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కెఎల్‌ఎన్‌రావు, మందడి సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, జిల్లా నాయకులు ధారావత్ లక్ష్మణ్, చంటి, నర్సింహారావు, రాహుల్, నాగుల్‌మీరా, వేణు, నకరికంటి చిరంజీవి, ధారావత్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## జిల్లాలో జనగణన ప్రారంభ దశ శిక్షణ తరగతులు ప్రారంభం

**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లాలో ఏప్రిల్ 18 నుండి జనగణన మొదటి దశకు సంబంధించిన శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని జిల్లా ప్రధాన జిల్లా జనగణన అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో భాగంగా మొత్తం 13 ఛార్జ్ లెవెల్ కేంద్రాలలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. ఏప్రిల్ 18, 20, 21 తేదీలలో ఈ శిక్షణ తరగతులు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా ప్రతి కేంద్రంలో ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధి విధానాలు, బాధ్యతలు మరియు సాంకేతిక అంశాలపై వారికి అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే సిబ్బంది సమయానికి హాజరై, అందిస్తున్న మార్గదర్శకాలను అవగాహన చేసుకొని కచ్చితంగా పాటించాలని సూచించారు. జనగణన విధుల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పారదర్శకంగా సెన్సెస్ నిర్వహించాలని సూచించారు.

## ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలం కేంద్రంలోని కళా తారక్ డయాగ్నొస్టిక్ సెంటర్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 137వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో తుర్కపల్లి ప్రాంత ప్రజలకు ఉచితంగా బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి, ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజ్ కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ చావా అశ్లేషలచే ఉచిత కన్సల్టేషన్ నిర్వహించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరంలో 100 మంది వరకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తారక్ డయాగ్నస్టిక్స సెంటర్ నిర్వాహకులు కొండల్ రెడ్డి, పడిగం భానుశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హీట్ వేవ్ కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** వేసవి కాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు నల్లగొండ నగరపాలక సంస్థ కమిషనర్ బి.చరత్ చంద్ర తెలిపారు.శుక్రవారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీవ్ర ఎండల నేపథ్యంలోజిల్లా కలెక్టర్,మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి హీట్ వేవ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినదని తెలిపారు.ఈ కంట్రోల్ రూమ్ ప్రతిరోజూ ఉదయం 06 గంటల నుండి రాత్రి10 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు.నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు అధికారులు,సానిటరీ సిబ్బంది ఇతర సంబంధిత అధికారులు పై నంబర్లను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

## పౌష్టికాహారాన్ని అందించాలి



**ప్రజాపక్షం/చింతపల్లి :** చిన్నారులకు, గర్భిణీలకు మహిళలకు పౌష్టికారమైన ఆహారాన్ని అందించాలని ఘడియగౌరారం గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు అన్నారు. మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ గ్రామ సర్పంచ్ హేమలత నరేందర్‌రావు హాజరై మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలలో మహిళలకు, చిన్నారులకు గర్భిణీలకు మంచి పోషకాహారం అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆరు ఏళ్లలోపు చిన్నారుల ఎదుగుదల నివారణకు, రక్తహీనత, బరువు తక్కువ నివారణకు, మహిళల్లో కౌమార రక్తహీనత నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రసన్నలక్ష్మి , ఆ గ్రామ ఉపసర్పంచ్ కృష్ణయ్య, అంగన్వాడి టీచర్లు వీణ, లక్ష్మి , వెంకటమ్మ, సెక్టార్ టీచర్స్, ఆశా వర్కర్లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల విక్రయం చట్ట విరుద్ధం

**ప్రజాపక్షం/నాంపల్లి :** నకిలీ విత్తనాల విక్రయం చట్ట విరుద్ధమని,అలాంటి ఘటనలు గమనించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని మునుగోడు డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారి వేణుగోపాల్ రైతును కోరారు. రైతులు అప్రమత్తంగా ఉండి, నాణ్యమైన విత్తనాలు ఉపయోగించడం ద్వారా మంచి దిగుబడులు సాధించాలని సూచించారు.మునుగోడు డివిజన్ పరిధిలోని కొన్ని మండలాల్లో మధ్యవర్తులు రైతులను మోసం చేస్తూ నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్లు సమాచారం అందుతున్నదని తెలిపారు.ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా బీటీ కాటన్ విత్తనాల ప్యాకెట్లపై ఉన్న రిజిస్ట్రేషన్ నెంబర్లు, క్యూఆర్ కోడ్‌ను పరిశీలించడం ద్వారా నాణ్యతను నిర్ధారించుకోవచ్చని వివరించారు.

## నేడే కార్మిక ఎన్నికలు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం చిన్న రావులపల్లి గ్రామంలో గల హిందుస్థాన్ శానిటరీ వేర్ పరిశ్రమ కార్మిక ఎన్నికలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ ఎన్నికల్లో బిఎమ్‌ఎస్ టిఆర్‌ఎస్ కార్మిక విభాగం అభ్యర్థులు పోరా హోరిగా ప్రచారం నిర్వహిస్తూ బరిలో నిలిచారు. ఈ పరిశ్రమలో కార్మిక 3 వేల మంది కార్మికుల పనిచేస్తూ ఉండగా అందులో 560 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఈ ఎన్నికల్లో టిఆర్‌ఎస్ కార్మిక విభాగం సీనియర్ నాయకులు గాదే నరేందర్ రెడ్డి, ట్రాక్టర్ గుర్తు రాగ బిఎంఎస్ భారత మజ్దూర్ సంఘ్ యూనియన్ తరపున బీజేవైఎం నాయకులు అంబటి తరుణ్ రెడ్డి కాగడ గుర్తుతో పోటీలో నిలిచారు. ఈ ఎన్నికల్లో కార్మిక సమస్యలు పరిష్కరించడంలో గాదె నరేందర్ రెడ్డికి అనుభవం ఉన్నప్పటికీ అంబటి తరుణ్ రెడ్డి కార్మిక సంఘాల్లో అనుభవం లేకున్నా బిజెపి పార్టీ హెచ్‌ఎంఎస్ మద్దతుతో కార్మిక ఎన్నికల్లో గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు.



## స్వామిని దర్శించుకున్న కోదాడ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని ఉండ్రుగొండ శ్రీలక్ష్మి నృసింహ స్వామిని శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు ఆమెకు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్ పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి అవమానకర వ్యాఖ్యలు సరైంది కాదు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** బిజెపి ఎంపి అవమానకర వ్యాఖ్యలు సరైంది కాదని బిఆర్ఎస్ నాయకులు ఖండించారు. శుక్రవారం మండల కేంద్రంలో పలువురు నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిజెపి ఎంపి తెలంగాణ రాష్ట్రంపై ఇండియా పాకిస్తాన్ వ్యతిరేక దోరణితో చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తున్నాయన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు మూడు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు, అన్నదేవ వెంకన్న, అన్నదేవ సతీష్, గడ్డం వెంకన్న, బెల్లంకొండ వెంకన్న, కృష్ణచారి పాల్గొన్నారు.

## 'భారత్-పాకిస్తాన్' విభజనతో పోల్చడం దేశద్రోహం

**ప్రజాపక్షం/రామన్నపేట :** బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ చైర్మన్, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో చట్టం చేసి రాజ్యాంగబద్ధంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పాకిస్తాన్, భారత్ విభజనతో పోల్చడం దేశద్రోహానికి పాల్పడడం లాంటిద న్నారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## అమావాస్య అన్నదానం

**ప్రజాపక్షం/భువనగిరి :** వైశ్య ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో భువనగిరి ఏరియా ఆసుపత్రి వద్ద అమావాస్య అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెలపల్లి శ్రీవాణి రవికుమార్, వైద్యులు కిరణ్, డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ యశోద ముఖ్య అతిథుల చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమ సరస్వతి, డివిజన్ అధ్యక్షులు కుకూటపు సంధ్యారాణి పాల్గొన్నారు.



# ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీజీఈ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు, కాంట్రాక్ట్ , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ నాగిళ్ల మురళి,కన్వీనర్ బి.యాదయ్య,స్టేట్ సెక్రటరీ సుంకరి భిక్షం గౌడ్,జాయింట్ సెక్రటరీ అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల తరఫున 206 సంఘాలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జె.శేఖర్ రెడ్డి,యాకుబ్ నాయక్,కాలం నారాయణ రెడ్డి,నర్రా శేఖర్ రెడ్డి, చేపూరి నరసింహచారి,నిమ్మన గోటి జనార్ధన్, మేకల జాన్ రెడ్డి,యడ్ల సైదులు,తరాల పరమేష్,ఎస్.ఆంజనేయులు,గేర నరసింహ,నలప రాజు వెంకన్న,సిహెచ్.లింగయ్య, కే.మనోజ్ ప్రదీప్, ఏ. లక్ష్మయ్య,వంగూరు విజయకృష్ణ, బి.సైదులు నాయక్,బి.రవి నాయక్,డి.ఐ.రాజు,రణదీవే తదితరులు పాల్గొన్నారు.



## ఆదిమధ్యాంతరహితుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఊరేగింపు

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరిలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో శోభాయ మానంగా ఊరేగింపును నిర్వహించారు. ఈ ఊరేగింపులో భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# చిరుధాన్యాలలో అధిక పోషకాలు లభ్యం



**ప్రజాపక్షం/త్రిపురారం:** గర్భిణీస్త్రీలు పాలిచ్చే తల్లులు మంచి పోషణ ఆహారాన్ని తీసుకోవాలని సిడిపిఓ చంద్రకళ అన్నారు.మండల పరిధిలో చెన్నై పాలెం సెక్టార్ కింద ఉన్నటువంటి హజ్జ తండా రూపుల తండా గ్రామాల్లో శుక్రవారం అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో పోశం పక్వాడ 15 రోజుల అవగాహన కార్యక్రమం ను ఏర్పాటు చేయగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమాలు రూపుల తండాసర్పంచ్ రఘునాయక్,డొంక తండ బిచ్చు,ఉప సర్పంచ్ మంగతా నాయక్,కార్యదర్శి పుల్లారెడ్డి,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నాంపల్లి :** చిరుధాన్యాలతో అధిక పోషకాలు లభ్యమవుతాయని అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల తెలిపారు.శుక్రవారం మండలంలోని పసునూరు అంగన్వాడి కేందద్రంలో గ్రామ సర్పంచ్ కాశి మల్ల గోవర్ధన్ ఆధ్వర్యంలో పశుపోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండిగా ఆంజనేయులు,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** తల్లి, బిడ్డల ఎదుగుదలే అంగన్‌వాడీ కేంద్రాల లక్ష్యం అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ యాక్‌పాషాబేగం అన్నారు. శుక్రవారం గుండాల మండలం అనంతారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ నిర్వహించారు. అనంతరం అనంతారం, సుద్దాల అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ సి సి డేను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం రజియ, ఆశా కార్యకర్తలు రమాదేవి, శోభారాణి, నజ్మ, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, స్వప్న, మౌనిక, విఓఏలు పద్మ, మంజుల, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** చిన్న పిల్లల ఎదుగుదలతో పాటు విద్యా నైపుణ్యాలు నేర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి నర్సింహరావు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషక పక్వాడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సటేన్షన్ అధికారి జ.స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు సృజనరాణి, కరుణ, జయమ్మ, స్కూల్ ప్రాధానోపాధ్యాయులు మామిడి అరవింద్, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ:** తిరుగండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీస్త్రీలు ,0 నుండి 2 సంవత్సరాల పిల్లల పోషణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, తొలి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ జంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు.కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాగమణి,సూపర్వైజర్ యశోద,అంగన్వాడీ టీచర్లు నిర్మల,శ్రీదేవి హాజరయ్యారు.





## ప్రభుత్వ బడులే ప్రగతి బాటలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే బలమైన పునాది అని మండల విద్యాధికారి మేక నాగయ్య తెలిపారు.రాబోయే విద్యాసంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని నకిరేకల్ మండలంలోని నోముల గ్రామంలో ఎంపీపీఎస్ నోముల పాఠశాల ఆధ్వర్యంలోముందస్తు బడిబాటe కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన బోధనతో పాటు యోగా,కరాటే వంటి కార్యకలాపాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి పుట్ట బత్తుల జయమ్మ,ఉపసర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు చల్మరాజు,ఉపాధ్యాయులు,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారమే ముద్దు




**ప్రజాపక్షం/నకిరేకల్:** పిల్లల ఆరోగ్య రక్షణకు పౌష్టికాహారం కీలకమని,జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని ఐసిడిఎస్ సిడిపిఓ ఆశ్ర అంజుమ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నోముల గ్రామ అంగన్వాడి కేంద్రం3లో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించి చిన్నారులను అభినందించారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ పొట్టబత్తుల జయమ్మ వెంకటేశం,ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని,ప్రదం అధికారి అరుణశ్రీ,అంగన్వాడీ టీచర్లు అస్మత్ బేగం ,కైరునిసా బేగం,జాజుల లక్ష్మి,సరిత పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం వారి నైపుణ్యాన్ని పెంపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మ ణ్, సిఆర్‌పి వీరస్వామీ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యాదయ్యకు అభినందనలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట తైబజార్ వేలం రికార్డు సృష్టించింది. రామన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాట రూ.77,000గా ప్రభుత్వం పాట నిర్వహించగా దానికి 15 మంది వేలంపాటలో పాల్గొన్నారు. అత్యధికంగా పట్టణ కేంద్రానికి చెందిన లగ్గోని యాదయ్య ఒక లక్ష 68 వేలకు దక్కించుకోవడం జరిగింది. ఈ వేలం యొక్క కాలపరిమితి ఒక సంవత్సరం వరకు ఉంటుంది. వేలంలో తైబజార్ దక్కించుకున్న యాదయ్యకు రామన్నపేట పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఘనంగా సర్వేపల్లి వర్ధంతి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలోని ఉషోదయ విద్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు. రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.